# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ

## టెండర్ ప్రకటన

NO.P4/797(03)/2025-DPTO/NTR

డిపిటిఓ, NTR జిల్లా వారి కార్యాలయము,
విజయవాడ, తేది. 23.07.2025.

విషయము:- APPTD (APSRTC), ఎన్.టి.ఆర్. జిల్లా, అన్ని డిపో మేనేజర్ల ఆఫీస్ మరియు నాన్ ఆపరేషన్ యూనిట్ నందు DEO/TYPISTS ను సప్లై చేయుటకొరకు టెండర్లలో పాల్గొనుటకు అనుభవం మరియు ఆసక్తి గల వారి నుండి నిర్ణీత ఫారం లో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

-::-::-

1. APPTD (APSRTC), ఎన్.టి.ర్.,జిల్లా లోగల అన్ని డిపో మేనేజర్ల ఆఫీస్ నందు మరియు నాన్ ఆపరేషన్ యూనిట్ నందు DEO/TYPISTS మొత్తం 18 మందిని సప్లై చేయవలెను.
2. ప్రతి రోజు పనిచేయుటకు పెట్టవలసిన వారి సంఖ్య : E-18 DEO/TYPISTS.
3. పని నిమిత్తం నిర్ణయించిన కనీస నెలసరి విలువ :
   (7% ప్రాఫిట్ మార్జిన్ తో)
   (ఎ) పి.ఎఫ్. కోడ్ గల కాంట్రాక్టరుకు నెలకు : రూ.3,02,454/-
   (బి) పి.ఎఫ్. కోడ్ లేని కాంట్రాక్టరుకు నెలకు : రూ.3,02,922/-
4. కాంట్రాక్టు పరిమితి : 2 సంవత్సరములు (పని తీరును బట్టి మరియొక 1 సం. పొడిగించబడును)
5. ధరావత్తు సొమ్ము : రూ.1,00,000/-
6. పి.ఎఫ్., ఇ.ఎస్.ఐ. మరియు కాంట్రాక్టు లేబర్ తో కూడిన లేబర్ లైసెన్సు కలిగియున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. అన్ని అంశాలు ఒకటిగా ఉండి, ఒకరికంటే ఎక్కువ మంది టెండర్ ఫారం దాఖలు చేసిన సందర్భములో, అన్ని టెండరు ఫారంలు సరిగా ఉన్నచో టెండర్ కమిటీ వారు కాంట్రాక్ట్ వర్క్ ను లాటరీ ప్రాతిపదిక మీద కేటాయించబడును.
7. నిర్ణయించబడిన కాంట్రాక్ట్ విలువ కంటే తక్కువ వేసినచో టెండరు తిరస్కరించబడును.
8. కాంట్రాక్ట్ పొందిన టెండరు దారుడు జి.ఎస్.టి. కోడ్ కలిగియున్నచో ప్రతి నెలా కాంట్రాక్టు విలువ మొత్తము పై జి.ఎస్.టి. కట్టవలెను. ఆ విధముగా కట్టిన జి.ఎస్.టి. విలువను తిరిగి పొందగోరిన యెడల సదరు జి.ఎస్.టి. రశీదు నకలు నెలవారీ క్లెయిమ్ తో జతపరచవలెను మరియు కాంట్రాక్టు విలువ పై జి.ఎస్.టి. టి.డి.ఎస్. 2% (సి.జి.ఎస్.టి.-1%, ఎస్.జి.ఎస్.టి.-1%) మినహాయించబడును.
9. టెండరు ఫారము ఎవరి కొరకు తీసుకున్నారో వారి పేరు మీద వేయవలెను.
10. ఏ క్షణమునందైన ఏ కారణము తెలుపకయే టెండరు రద్దు చేయుటకు లేదా తిరస్కరించుటకు టెండరు కమిటీకి అధికారము కలదు.
11. టెండరు పొందినవారి ఇ.యం.డి. రుసుము సెక్యూరిటీ డిపాజిట్ గా మార్చబడును.
12. ఇ.యం.డి. రుసుము రూ.1,00,000/- లు క్రాస్ చేసిన డి.డి.ని పూర్తి చేసిన టెండరు ఫారముతో జతపరచి, డి.పి.టి.ఓ. APPTD, (APSRTC), ఎన్.టి.ర్.,జిల్లా, విజయవాడ వారి కార్యాలయము లో ఏర్పాటు చేసిన టెండరు బాక్సులో ఈ క్రింది ప్రకటించిన నిర్ణీత సమయంలో వేయవలెను. ఏదైనా జాతీయ బ్యాంక్ నుండి డి.డి.ని PTD, GOVT. OF A.P., VIJAYAWADA A/c No. 00000041318687907 వారి పేరు మీద తీయవలెను. టెండరు ఫారము ఖరీదు రూ. 1,770/- (18% జి.ఎస్.టి. తో కలిపి).

(త్రిప్పి చూడుము....)

13. నియమించవలసిన పనివార్ల సంఖ్య తగ్గవచ్చును లేదా పెరగవచ్చును.

14. పై టెండర్లకు సంబంధించిన టెండరు ఫారములు/దరఖాస్తులు **డి.పి.టి.ఓ., APPTD (APSRTC), ఎన్.టి.ర్.,జిల్లా, విజయవాడ వారి కార్యాలయము లో** ఉదయం గం.10.30 ని||ల. నుండి సాయంత్రం గం. 16.00 మధ్య **ది.25.07.2025 నుండి 05.08.2025** వరకు ఆఫీసు పని వేళలలో అమ్మబడును.

15. పూరించిన టెండరు ఫారములు డి.పి.టి.ఓ., **APPTD (APSRTC)**, ఎన్.టి.ర్.,జిల్లా, **విజయవాడ వారి కార్యాలయము లో**, ఏర్పరచిన టెండరు పెట్టిలో ది.06.08.2025 న మధ్యాహ్నం 14.00 గం.ల లోగా వేయవలెను, అదే రోజున మధ్యాహ్నం 15.00 గం. లకు టెండర్లు వేసిన వారి సమక్షములో గాని వారు ఆథరైజ్డుగా పంపిన ప్రతినిధుల సమక్షములో గాని టెండర్ల పెట్టె తెరువబడును.

16. కాంట్రాక్టర్ తాను నియమించిన వర్కర్లకు ప్రభుత్వం చే నిర్దేశించిన మినిమం వేజెస్ తగ్గకుండా ప్రతి నెల వేతనాలను మొదటి వారములో బ్యాంకు ఎకౌంట్ ద్వారా మాత్రమే చెల్లించి బ్యాంకు స్క్రోల్ ను క్లెయిమ్ బిల్లు తో పాటు అందజేయవలెను.

17. టెండరుదారు ఫారం "సి" కాంట్రాక్టు లేబర్ (ఆర్ & ఎ ) యాక్ట్ , 1970 (లైసెన్సు ఆఫ్ కాంట్రాక్టర్ ఎస్టాబ్లిష్మెంట్ ) లేబర్ లైసెన్సు తప్పనిసరిగా కలిగి ఉండవలెను.

18. ఒక వ్యక్తి పేరు మీద ఒక టెండెరు మాత్రమే దాఖలు చేయవలెను. అదే వ్యక్తి వివిధ ఏజెన్సీ /సొసైటి /సంస్థ లలో వివిధ హోదాలలో ఆ సంస్థల పేరు మీద ఒకటి కంటే ఎక్కువ టెండర్ల దాఖలు చేసినచో ఆ టెండరు ఫారము తిరస్కరించబడును మరియు ధరవత్తు సొమ్ము జప్తు చేయబడును.

19. కాంట్రాక్టు పొందిన టెండరు దారుడు, ప్రతీ ఒక్క వర్కర్ ను పనిలో పెట్టుటకు ముందే వారి పేరుమీద తప్పనిసరిగా రూ. 10,00,000/- (పది లక్షల రూపాయలు) విలువకు తగ్గకుండా " యాక్సిడెంట్ డెత్ ఇన్సూరెన్స్ పాలసీ " చేసి కాపీను ఆఫీసులో అందచేయవలెను.

20. కాంట్రాక్టు పొందిన టెండరు దారుడు అనుమతి పొందిన అటెండర్ల " యాక్సిడెంట్ డెత్ ఇన్సూరెన్స్ పాలసీ " కాపీలను ఆఫీసులో అందచేసిన తరువాత మాత్రమే, కాంట్రాక్టు మొదలవును.

నిర్ణయించిన పనులకు సంబంధించిన విధులు – నిబంధనలు టెండరు ఫారంతోపాటు ఇవ్వబడును.

**డి.పి.టి.ఓ. APPTD (APSRTC)**
**ఎన్.టి.ర్. జిల్లా, విజయవాడ**

దీని నకలు ఈ క్రింది వారికి తగు సమాచారము నిమిత్తము పంపడమైనది.

1. ఎన్.టి.ర్./కృష్ణా జిల్లా లోని అన్ని డిపో మేనేజర్లకు/పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నోటీసు బోర్డులకు
2. మండల రెవెన్యూ ఆఫీసర్(అర్బన్), విజయవాడ వారికి
3. డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ మరియు డిప్యూటీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, ఎన్.టి.ర్. జిల్లా , విజయవాడ వారికి
4. ఎస్.యం.ఓ, సి.బి.ఎస్. DISPENSARY విజయవాడ వారికి
5. డి.పి.టి.ఓ. ఏ.పి.యస్.ఆర్.టి.సి, ఎన్.టి.ర్. జిల్లా, విజయవాడ కార్యాలయాము వారి నోటీసు బోర్డులలో వేసి తగు ప్రచారము ఇవ్వవలసినదిగా కోరడమైనది.